దుర్గమ్మా... కరుణించవమ్మా



వాల్మీకీపురం: మహిషామర్దినిగా చింతపర్తి శ్రీకన్యకాపరమేశ్వరీ అమ్మవారు



పీలేరు : దుర్గాదేవి అలంకరణలో కన్యకాపరమేశ్వరి

దేవీ నవరాత్రి ఉత్సవాలు జోరుగా సాగుతున్నాయి. అమ్మవారు విశేష అలంకారంలో భక్తులను కరుణిస్తున్నారు. మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లోని అమ్మవారి ఆలయాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. పలు చోట్ల ఆర్యవైశ్య సంఘాలు సేవా కార్యక్రమాలు నిర్వహించాయి. -సాక్షి,నెట్‌వర్క్



మదనపల్లె సిటీ: దుర్గాదేవిగా శ్రీలలిత త్రిపురసుందరి అమ్మవారు



మదనపల్లె సిటీ:వాసవీ అమ్మవారి పూజల్లో భక్తులు



మదనపల్లె సిటీ: కోట వీధిలో దుర్గా అమ్మవారు



కేవీపల్లె : శ్రీ దుర్గాదేవి అలంకరణలో శ్రీ మూలస్థానమ్మ



రామసముద్రం: మహిషాసుమర్థిని అలంకారంలో చౌడేశ్వరిదేవి

నిమ్మనపల్లె కట్ట దర్గాకు సీసీ రోడ్డు నిర్మాణం



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నిమ్మనపల్లె : ఉమ్మడి చిత్తూరుజిల్లాలో ప్రముఖ దర్శనీయక్షేత్రంగా పేరుమోసిన నిమ్మనపల్లె కట్ట సయ్యద్‌షావలీ దర్గాకు సీసీ రోడ్డు నిర్మాణం త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే నవాజ్‌బాషా వెల్లడించారు. ఆదివారం సాయంత్రం స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, దర్గా పెద్దలతో కలిసి సయ్యద్ షావలీ దర్గాకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీసీ రోడ్డు నిర్మాణం చేయనున్న రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్నిగ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి మూడు విడతల్లో దాదాపు రూ.270 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు చెప్పారు. ఎంపీపీ నరసింహులు, సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ సదాశివరెడ్డి పాల్గొన్నారు.

ముగ్గురు జూదరుల అరెస్ట్

పెద్దతిప్పసముద్రం:మండలంలోని బూచిపల్లి సమీప పొలాల్లో ఆదివారం పోలీసులు పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు. ముగ్గురు జూదరులను అరెస్ట్ చేయడంతో పాటు రూ.3,380ల నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ రవీంద్రబాబు తెలిపారు.

నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలి

పీలేరురూరల్ : పాత నేరస్తులు నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రాయచోటి డీఎస్పీ మహబూబ్‌బాషా అన్నారు. ఆదివారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో పాత నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. సీఐ మోహన్‌రెడ్డి, ఎస్ఐ నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

వాల్మీకిపురం: చదువుతో పాటు క్రీడల్లో రాణించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని స్థానిక సీఐ సురేష్‌కుమార్ అన్నారు. ఆదివారం వాల్మీకిపురం జీవీఎస్ సీఎస్ క్రీడా మైదానంలో దసరా క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఎస్ నాగేశ్వర్‌రావ్, టోర్నీ నిర్వాహకులు శ్రీధర్‌కుమార్, ఖాదర్‌బాషా, భరత్, షాహిద్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దైవచింతనతో మనస్సుకు శాంతి

తంబళ్లపల్లె: ఆధ్యాత్మిక, దైవచింతనతో ప్రజలకు మనశ్శాంతి చేకూరుతుందని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి తెలిపారు. ఆదివారం మరిమిరెడ్డిగారిపల్లె, కొత్త కురవపల్లె గ్రామస్తులు పునఃనిర్మించిన కోటకొండ గంగమ్మ ఆలయంలో నూతన విగ్రహ ప్రాణఃప్రతిష్ఠలో పాల్గొని పూజలు చేశారు.

ఘనంగా శ్రీ రామకోటి యజ్ఞం

గుర్రంకొండ: మండలంలోని ఎల్లుట్ల గ్రామంలో వెలసిన శ్రీసచ్చిదానంద ఆశ్రమంలో శ్రీ గరుడార్యుల శిష్యబృందం ఆధ్వర్యంలో శ్రీ రామకోటి యజ్ఞం ఘనంగా నిర్వహించారు. ఈనెల 16 నుంచి ఆశ్రమంలో శ్రీరామకోటి యజ్ఞం ప్రారంభించారు. నిర్విరామంగా ఏడురోజుల పాటు ఈకార్యక్రమం నిర్వహించి ఆదివారం ముగించారు. నిత్యం భక్త జనసందోహంతో రామనామ జపాన్ని తారక మంత్రంగా జపిస్తూ భక్తిశ్రద్ధలతో ఈకార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆశ్రమంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.